ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 07 జూన్, 2024 | పేజీలు : 03

# అంతర్రాష్ట్ర దొంగలముఠా అరెస్ట్



మెయిన్ 7లో



## విద్యార్థులసంఖ్య పెంచేందుకే

# బడిబాట

## కలెక్టర్

మెయిన్ 7లో



## ప్రైవేట్ బడులు వద్దు..

# ప్రభుత్వ బడులు ముద్దు

ప్రజాపక్షం/చిగురుమామిడి : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని బొమ్మెనపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులలో విద్యా భోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తప్పకుండా ప్రభుత్వబడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్థుం దరికీ ఉచిత విద్య, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్స్, మధ్యాహ్నభోజనం, రాగిజావ, రెండు జతల దుస్తులు, ఈ సంవత్సరం ఉచితంగా షూస్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డబ్బులు వృధాగా ఖర్చు చేయకుండా మంచి విద్యార్హత గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు తోట శ్రీలత, ఉపాధ్యాయులు కానుగంటి రాజమౌళి, శ్యామయ్య, జ్యోత్స్న, శంకరమ్మ, ప్రతిమ, శ్రీనివాస్, రవీందర్, జ్యోతి, సరోజన, షబానా అజ్మీ, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు, యువతులు మౌనం వీడండి.. నిర్భయంగా పోలీస్‌లను సంప్రదించండి..

- మహిళలుకు అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృదం
- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 03 కేసులు , 04 పెట్టి కేసులు నమోదు
- మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్‌కి ఫిర్యాదు చేయండి
- 8712656425 లేదా డయల్ 100కు డయల్ చేయండి
- చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్ పి.అఖిల్ మహాజన్

విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మే నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 03 ఎఫ్ ఐ ఆర్‌లు, 04 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియొక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎస్పి మాట్లాడారు. మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్

# మఫ్టీలో షీ టీమ్ సిబ్బంది నిఘా



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్ ఎస్ పి తెలిపారు.డగగడడ

# వాహనాల దొంగ అరెస్ట్

- మూడు ద్విచక్ర వాహనాలు ఆరు లక్షల నగదు స్వాధీనం
- డిఎస్పీ ఉమామహేశ్వర రావు

ప్రజాపక్షం/ మెట్‌పల్లి: జాల్సాలకు అలవాటు పడి సులంభంగా డబ్బు సంపాదనా కోసం మోటార్ ద్విచక్ర వాహనాలు దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కి కటకటాల పాలైన సంఘటన జగిత్యాల జిల్లా, మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం. ఇబ్రహీంపట్నం మండలం సత్తక్కపల్లి కి చెందిన షేక ఇస్మాయిల్, తండ్రి హైదర్, వయసు(32) ఆటో నడపగా జీవిస్తూన్నాడు. నిందితుడు జల్సాలకు అలవాటు పడి ఆటో నడపగా వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలకు అలవాటు పడి బస్ స్టాండ్, హోటళ్ళు, బార్లు, రెస్టారెంట్లు ముందు హడావిడిగా తాళం వేయకుండా వెళ్లిన ద్విచక్ర వాహనలను దొంగిలించి వాటిని నిజామాబాద్, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, సిరిసిల్ల, తదితర ప్రాంతాల్లో గల ద్విచక్ర వాహనలను ఐదువేల రూపాయలకు స్క్రాప్ దుకాణదారులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు.. బైక్ దొంగతనాల కేసులు జిల్లాలో అధికం కావడంతో జిల్లా ఎస్పీ ఆదేశాలతో బృందాలుగా ఏర్పడి పోలీసులు గురువారం పాత బస్టాండు వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానం కలిగి అదుపులోకి తీసుకొని విచారించాగా ఈజీ మనికోసం బైక్ దొంగతనాలు చేస్తు వచ్చిన రూపాలతో జల్సాలు చేసేవాడినని, దొంగతనాలు చేసిన 20 బైకులను వివిధ ప్రాంతాల్లోని స్క్రాప్ దుకాణదారులకు అమ్మిన్నట్లు నిందితుడు ఒప్పుకోగా దొంగతనం చేసిన బైక్ లు కొనుగొలు చేసిన 15 మంది స్క్రాప్ దుకాణదారులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి ఆరు లక్షల రూపాయలను రికవరీ చేశామన్నారు,

# బడీడు పిల్లలను బడిలో చేర్పించండి...

**ప్రజాపక్షం/బాసరః** బడీడు పిల్లలను పనిలో పెట్టకుండా బడిలో చేర్పించాలని బాసర మండల ఎం ఈ వో మైసాజీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీన ప్రారంభమయ్యే బడిబాట ను అనివార్య కారణాల వలన విద్యాశాఖ అధికారులు పొడిగించారు.కాగా నేటి నుండి బాసర మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అన్ని శాఖల అధికారుల తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ అంగన్వాడి కార్యకర్తల తో పాటు ఉపాధ్యాయులు పిల్లల లో అవగాహన కల్పించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు.పేద విద్యార్థులకు నాన్యమైన ఉచిత విద్య అందాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయ శంకర్ సార్ పేరుపై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.తల్లి దండ్రులు సహకరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో



చదివే విద్యార్థిని విద్యార్థులకు సమదుస్తులు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాల లకు చేరాయని తహసీల్దార్ పవన్ చంద్ర అన్నారు.ముందుగా ప్రో.జయ శంకర్ సార్ చిత్ర పటానికి పూజలు చేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పవన్ చంద్ర,ఎంపిడిఓ అశోక్,మేజర్ గ్రామ పంచాయతీ ఈవో గోవిందరాజు,కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్, ఉపాధ్యాయులు గంగాధర్,మహేష్,నరేందర్,అంగన్వాడి కార్యకర్తలు,ఇతర ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## కౌఠ(బి) గ్రామంలో బడిబాట



**ప్రజాపక్షం/బోథ్‌ః** బోథ్ మండలం కౌఠ(బి) గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, హరిజన వాడ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 5 నుంచి 14 సంవత్సరాల పిల్లలను బడిలో చేర్పించడం గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్దం రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** బడీడు పిల్లలందరికి మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం బడి బాట కార్యక్రమాన్ని నిర్వ హిస్తోందని స్థానిక ఎంపీడీవో కొండ లక్ష్మ ణ్ అన్నారు. గురువారం మండలంలోని బాదిగూడ, సాథ్‌నంబర్, అడెగామ (బీ), ఇచ్చోడ, బోరిగామ గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వీధుల వెంట ర్యాలీ చేపట్టారు. విద్యను బలోపేతం చేయడం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చిన వార మవుతామని పేర్కొన్నారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభమవుతా యని ఆయన చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందిస్తోందని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యు లు, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బడిబాట కార్యక్రమం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం నుండి తలపెట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా పెద్దపల్లి లోని అమర్ నగర్, ప్రగతినగర్ పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతిఇంటి లోని బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాల లో చేర్చుకోవడం తో పాటు బడిబాట తో పాటు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత ను వివరిస్తూ తల్లి దండ్రుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మంజులత, రమాదేవి, సీఆర్పీ బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/లోకేశ్వరంః** మండల కేంద్రంలోని ఆయా గ్రామాలతో పాటు రాజుర గ్రామంలోని ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల మూడవ తేదీన బడి బాట కార్యక్రమం అనివార్య కారణాలవల్ల పోడగించడంతో ఆరవ తేదీన ప్రారంభించడం జరిగిందని ఉపాధ్యాయులు సురేష్ రావు,అంగన్వాడీ టీచర్లు తెలియజేశారు.ఈ సందర్భంగా సురేష్ రావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ పేరుపై బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నాణ్యమైన విద్య అందించడమే తమ



లక్ష్యమని విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడమే తమ ధ్యేయమని ఉపాధ్యాయులు మంచి విద్య అందించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సురేష్ రావు,రాజేశ్వర్,లావణ్య,విద్యా వాలంటీర్లు అంగన్వాడీ టీచర్లు లలితా,పద్మజావాణి శోభ ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ ఇంచార్జ్ మీడియా సమావేశం..

**ప్రజాపక్షం/బైంసాః** ముధోల్ నియోజకవర్గ ప్రజలకు బైంసా పట్టణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క గెలుపు కోసం రాత్రి అనక పగలనక శ్రమించిన కార్యకర్తలకు ధన్యవాదాలు మన ప్రభుత్వం ఉంది మన ముఖ్యమంత్రి ఉన్నారు.మన నియోజకవర్గంలో బిజెపి కి ఆదిక్యత వచ్చిందని మనం నిరుత్సాహపడవద్దు ఈ రోజు గెలుపు ఓటమి దిశగా ప్రయాణిస్తుంది. మన 30ఏళ్ల రాజకీయంలో ఎన్నో గెలుపు ఓటములు చూసాము మనం ప్రజల పక్షణ నిలబడదాం ప్రజా సమస్యల కోసం పాటుపడదం కార్యకర్తలు అంద



రికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు కార్యకర్తలకు నేను ఒక కుటుంబ సభ్యునిగా భవిస్తాను కార్యకర్తల సమస్యలు ప్రజల సమస్యలు తీర్చడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటాను సామాన్య ప్రజల మనసును గెలిపించుకొని రాబోయే ఎన్నికల కోసం సిద్ధమైద్ధాం అన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం:** గిరిజన కురస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్ఫమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ఓడేడు గ్రామానికి చెందిన గిరిజన కులస్తుల ఆధ్వర్యంలో గురువారం ఎల్ఫమ్మ వేడుకలు ఘనంగా జరుపుకు



న్నారు. ఈ సందర్భంగా గిరిజన కుల పెద్దలు పొలం పోశాలు, పొలం గట్టయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోణి కార్తె ప్రారంభం శుభ సందర్భంగా ఆనవాయితీ ప్రకారం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకుంటూ ఆనవైతి ప్రకారం గిరిజన కులస్తులందరూ కలిసి ఒకే చోట ఏల్పమ్మ గుడి వద్ద మేకలను బలిచ్చి వేడుకలను జరుపుకొని వనభోజనాల నిర్వహించుకుని వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జంగ మొండయ్య, పొలం చిరంజీవి, పొలం లక్ష్మి య్య,తోట దివాకర్, బొడ్డు గట్టయ్య, కూన రాజేందర్, పొలం రాజయ్య, బొమ్మిడి మల్లేష్, పొలం నర్సయ్య, సుమన్, తిరుపతి, పొలం స్వామి, సతీష్, సంతోష్ తో పాటు కులస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ః** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దిలవార్‌పూర్ మండలంలోని కంజర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నిమ్మ సాయి రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో గురువారం దేవేందర్ రెడ్డి ఆసుపత్రిలో వారిని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీ హరిరావు పరామర్శించడం జరిగింది. వారితో ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ దేవేందర్ రెడ్డి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అయన వెంట నాయకులు ఎంబడి రాకేష్,డా. ఈసవేని మనోజ్ యాదవ్, మండల నాయకులు కోడేవిజయ్, కోడె శ్రీనివాస్, ఆర్గుల రమణ, శ్రీహరి, బోడ్డు సాయి, నిమ్మ గణేష్, పేషంట్ బంధువులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఖరీఫ్ సాగుపై అవగాహన: వ్యవసాయ అధికారి ఉమేష్..

**ప్రజాపక్షం/లోకేశ్వరంః** ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్న రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి ఉమేష్ అవగాహన



కల్పించారు.ఈ సంర్భంగా రాజుర గ్రామంలోని రైతులతో మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు కొనుగోలు చేసినంతరం రసీదును తీసుకొని పంట అయిపోయేంత వరకు భద్రపరుచుకోవాలని రసీదు పై లాట్ నెంబర్ గడువు కాలం సరి చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు మృతి...

**ప్రజాపక్షం/మంథని:** మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన కటుకు తిరుపతికి చెందిన ఆవు పిడుగుపాటుకు గుర్రై మృతి చెందింది. రెండు రోజుల క్రితం మేత కోసం వెళ్లిన ఆవు ఇంటికి తిరిగి రాలేదు. గురువారం ఆవు కోసం సమీప పంట పొలాల్లో వెతుకగా మృతి చెందిన కన్పించిందని



బాధితుడు తిరుపతి తెలిపారు. రెండు రోజుల క్రితం ఉరుములు మెరుపులతో కూడినవర్షంతో పాటు పిడుగులు పడ్డాయని, తన ఆవు కూడా పిడుగుపాటుకు గుర్రై మృతి చెందిందని ఆయన తెలిపారు. ఆవు విలువ సుమారుగా రూ.35వేలు ఉంటుందని, పాలు అమ్ముకుని జీవనం సాగించే తనకు నష్టం జరిగిందని, తనను ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

## నీట్‌లో మంచి స్కోర్ సాధించిన న్యూవెల్మల్ వాసి

**ప్రజాపక్షం/సోన్ః** తల్లిదండ్రుల ఆలోచనలకు విలువనిస్తూ,తన అక్క లిద్దరిని ఆదర్శంగా తీసుకొనడం వలన,నీట్ ఫలితాల్లో 500 స్కోర్ సాధించానని సోన్ మండలంలోని న్యూ వెల్మల్ గ్రామానికి చెందిన గోలి ఆకాష్ అన్నారు.ఆ విద్యార్థి తండ్రి గోలి సాయన్న మాట్లాడుతూ మా అమ్మానాన్నలు 20 సంవత్సరాల క్రితం పక్షవాతం



తో 40 రోజులు ఆస్పత్రిలో ఉన్నారని,అక్కడ వైద్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ,వైద్యులు ప్రాణంపోసే మరో దేవుళ్ళతో సమానమని,ఎలాగైనా మా పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని అనుకున్నాను.అనుకున్నట్లుగానే మొదటి కూతురు అక్షర సాయి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం నా కుమారుడు నీట్లో 500 స్కోర్ సాధించడం నాకు ఆనందంగా ఉందని అన్నారు.

## హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసిన మున్సిపల్ సిబ్బంది

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లను మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో కలిసి సిబ్బంది తనిఖీ నిర్వహించారు. గురువారం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న హోటలలో తనిఖీలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ రానున్న వర్ష కాలం దృష్ట్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటళ్లు టిఫిన్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగలు, కుళ్ళిన పదార్థాలు నిలువ ఉంచకూడదని అలాగే వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచవద్దని స్వచ్ఛమైన మంచినీరును ప్రజలకు అందించాలని కోరారు ..ఎప్పటికప్పుడు చెత్త చెదారని తొలగించాలని మున్సిపల్ వాహనానికి అందించి సహకరించాలని వర్షాకాలంలో రుగ్మతలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి ,కాబట్టి ప్రతి ఒక్క హోటల్ యజమానులు పరిశుభ్రత పాటించాలని ముందు జాగ్రత్తగా తనిఖీలు నిర్వహించి హెచ్చరిస్తున్నామని హెచ్చరికలను పెడచెవిన పెడితే జరిమానాలతో పాటు హోటలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, రాజకుమార్ , మున్సిపల్ సిబ్బంది తోపాటు పాల్గొన్నారు.

# ప్రజాఆశీర్వాదంతోనే కేంద్రంలో మళ్లీ అధికారం...

**ప్రజాపక్షం/మంథని:** కేంద్రంలో పదేళ్ల మోడీ పాలనపై ప్రజలకు నమ్మకం పెరిగిందని, ప్రజల ఆశీర్వాదంతోనే మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథనిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా మోడీ ఎన్నిక కావడం శుభ సూచికమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ సత్తా చాటిందని, కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చిందని, కాంగ్రెస్‌కు దీటైన పార్టీ బీజేపీ అని ప్రజల గ్రహించి రాష్ట్రంలో 8సీట్లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే బీజేపీ పార్టీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరింత పుంజుకుందని, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఉనికి లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకు పార్లమెంట్ ఎన్నికలే నిదర్శనమన్నారు.



రాష్ట్ర ప్రజలకు బీజేపీ పార్టీపై విశ్వాసం పెరిగిందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఆదరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బోగోజు శ్రీనివాస్, నాయకులు రాపర్తి సంతోష్, కోరబోయిన మల్లిక్, లక్ష్మణ్, అరుణ్, మురళీ కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముల్కనూరులో బడిబాట



**ప్రజాపక్షం/చిగురుమామిడిః** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూరు గ్రామంలో గల ప్రభుత్వ హైస్కూల్, ప్రైమరీ పాఠశాల ఆద్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వాడవాడలా ర్యాలీ నిర్వహించి బడి ఈడు విధ్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, కనీస అవసరాలపై తల్లి తండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బండ నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు వనిత, చిల పద్మ, వీఓ అధ్యక్షురాలు పందిపల్లి లక్ష్మి ,సిఏలు శ్రీదేవి, మహిళా సంఘం సభ్యురాలు శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు గజ్జల మంగ, దొబ్బల మావురవ్వ, విధ్యార్థులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

**ప్రజాపక్షం /ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల లో బడిబాట కార్యక్రమం నేటి నుండి 6వ తారీకు నుండి 19 తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం దృష్టిలో పెట్టుకొని బడిబాట కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా ముత్తారం గ్రామంలోని అన్ని కుటుంబాలను సందర్శించి ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చి సర్వతోముఖాభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం పద్మాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేయడంలో అందరూ ముందుండాలి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన యాంసాని భాగ్యలక్ష్మి భర్త లక్ష్మణ్ దంపతులు నివాసం ఉండేవారు. వీరికి పిల్లలు లేరు. తల్లిదండ్రులు లేరు. నా అనే వారు ఎవరూ లేరు. ఇల్లు లేదు, జాగా లేదు. లక్ష్మణ్ అంధుడు కాగా 2007లో చనిపోయాడు. యాంసాని భాగ్యలక్ష్మి కి ఒక కాలు లేదు. వికలాంగురాలు. తన చేతిలో చిల్లిగవ్వ లేక తనకు బ్రతుకుదెరువు గురించి చేయూతనివ్వమని కోరగా, ఈ క్రమంలో ఏవిఓపిఏ జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ తాను నడిపిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల రెండు వాట్సప్ గ్రూపుల ద్వారా పలువురు ఆర్థిక సాయం చేయగా, డెబ్బై వేల నగదు సమకూరింది. సదరు నగదను గురువారం రోజున అడిషనల్ ఎస్పీ చేతుల మీదుగా యాంసాని భాగ్యలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నిరుపేద మహిళా వికలాంగురాలికి బ్రతుకుదెరువు గురించి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ః** ఎన్డీయే, ఇండియా కూటమిలు ప్రజాతీర్పును గౌరవిస్తూ దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సామాజికవేత్త ఎం.శ్రీనివాస్ కోరారు. పదవి, అధికారం, హోదా, పార్టీ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాలు కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా దేశ ప్రయోజనాలు కాపాడాలన్నారు. తద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారవుతారన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య ప్రభుత్వం సాధ్యమవుతందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజా ప్రభుత్వ నిర్మాణానికి ప్రజలు స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవలని పర్యటనలు చేసినట్లు వివరించారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



**ప్రజాపక్షం బుగ్గారం :** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బుగ్గారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుగ్గారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య తో పాటు విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు జోగినపల్లి సరిత, పెద్దన వేణి మనిషా, ఏపీఎం మోహన్ దాస్, పంచాయతీ కార్యదర్శి అక్బర్, సి ఆర్ పి పురుషోత్తం ఉపాధ్యాయులు రవి ప్రసాద్, లచ్చయ్య, సత్యనారాయణ, అశోక్, రత్నం, వేణు జయప్రద, కృష్ణవేణి, శ్రీధర్, ప్రకాష్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రుద్రవరపు అంజయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మరణవార్త తెలియగానే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు శ్రీరాములపల్లి మాజీ ఉప సర్పంచ్ గుత్తికొండ రవికుమార్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆ నిరుపేద కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలె రామారావు, మేకల సురేష్ తదితరులున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలు పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యా అధికారి కార్యాలయం డిఈవో జగన్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అక్రమ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ విక్రయిస్తున్న కొన్ని పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక భద్రత లేని కొన్ని పాఠశాలల్లో అత్యవసర, మార్గదర్శకాల ప్రకారం సరైన మౌలిక సదుపాయాలు, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, కనీసం ఫీజుల




బోర్డు ఎక్కడ ఏర్పాటు చేయడం లేదన్నారు. పిల్లలకు ప్లే గ్రౌండ్, పి.ఇ.టీ.లు లైబ్రరీ లు కూడా లేరని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ అధ్యక్షులు సమీర్ పట్టణ అధ్యక్షులు శివ సాయి రెడ్డి నాయకులు విజయ్, అనిల్ కుమార్, రాహుల్, నాగరాజు, రామస్వామి నాయకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడికి చేయూత



**ప్రజాపక్షం/చందుర్తి:** ఓ రోడ్డు ప్రమాదంలో ఒక కాలు, రెండు చేతులు విరిగి మంచానికి పరిమితం అయిన ఓ యువకుడికి అతని మిత్రుడు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన ఎల్లా రమేష్ గత 15 రోజుల కింద మల్యాల గ్రామంలో కారు ఢీకొని తన కాలు, రెండు చేతులు విరిగి మంచానికి పరిమితం అయ్యాడు. మిత్రుడు దీనస్థితి తెలుసుకున్న పదో తరగతి మిత్రులు 17వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. ఈ స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు. సదరు యువకుడికి సాయం చేయాలనుకునే దాతలు 7330920523 నంబర్ కి సంప్రదించాలని కోరారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన యువకులను పలువురు అభినందించారు.

## పిడుగుపాటు గుర్రై తీవ్ర అస్వస్థత



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం బాకురుపల్లి గ్రామానికి చెందిన బొల్లారం యాదవ్ గొర్రెల కాపరి పిడుగు పాటుకు గుర్రై తీవ్ర అస్వస్వతకు గురయ్యాడు. గురువారం ఈదురుగాలులతో మండలంలో భారి ఎత్తున వర్షంతో పాటుగా వర్షం పడి పిడుగు పడింది, ఎల్లయ్య చాతిలో ఎడమభాగం కాలింది. తీవ్ర అస్వస్థతకు గుర్రై స్పృహ కోల్పోయాడు, సమీపంలో ఉన్న మాజీ సర్పంచ్ రవీందర్ కలిసి ఎల్లారెడ్డిపేటలోని పైవేటు ఆసుపత్రికి తరలించారు.వైధ్య బృందం చికిత్స చేస్తున్నారు ఆయకుభార్య పిల్లలు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**ప్రజాపక్షం/మల్లాపూర్ః** ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరించి మేరుగైన విద్య అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని గ్రామాల్లో చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గురువారం గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు గ్రామ ప్రభుత్వ పాఠశాల తో పాటు ఆయా గ్రామాల లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులను చేర్పించి పాఠశాలలకు తోడ్పాటు అందించాలని ఉపాధ్యాయులు కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాపురెడ్డి వివిధ గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సౌదీ అరేబియాలో వేంపల్లి వాసి మృతి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ఖండేలా వెంకటి పొట్ట చేతిని పట్టుకుని నాలుగు రాళ్లు వెనకేసుకుందామని పరాయి దేశమైన సౌదీ అరేబియా వలస వెళ్లి చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గుర్రై అక్కడే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం జరిగింది. కుటుంబీకులు స్థానికుల వివరాల ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటి గత 15 సంవత్సరాలకు పైగా గల్ఫ్ దేశానికి వెళ్తున్నాడని, పరిస్థితులు అనుకూలించక అప్పుల భారం మోయలేక కుటుంబీకులతో బాధపడుతుండేవాడని, విధి వెక్కిరించి మనస్థాపానికి గుర్రైన వెంకటి గురువారం రూమ్ లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా అక్కడి సన్నిహితులు గమనించి కుటుంబానికి సమాచార అందించడంతో కన్నీటి పర్యంతమయ్యారు.అసలే నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక బిజెపి నాయకులు నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకెళ్లగా మృతదేహాన్ని ఇండియాకు రప్పించేలా చూస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.